# 487

"దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో..... ఆ పట్టణము కొరకు అబ్రాహాము ఎదురుచూచుచుండెను" హెబ్రీ 11:10

1. ఓహో! యెరూషలేమా - బంగారు పట్నమా
   నీయందు దృష్టి క్షేమ - మింపార నుండుగా
   ఆ కాంతి సంబరమ్ము - ఏ కన్ను కాంచెను
   జీవంపు భోజనము నీలోను తిందుము

2. సీయోను కొండపైన దూతాళి భక్తులు
   ఆ రక్త సాక్షులైన - వారెల్ల బాడుచు
   ఆ నిత్య కాంతిలోను - మహా ముదంబుతో
   శ్రీ యేసు క్రీస్తుతోను - సదా సుఖింతురహో

3. విముక్తులైనవారు - శ్రీ యేసుతోడున
   జయంబు గొన్నవారు - నిత్యంబు నందున
   శ్రీ యేసు గద్దెచుట్టి - తెల్లంగి ధారులై
   కీర్తించి కేలుతట్టి - హర్షింతు నిత్యులై

4. ఓ దివ్య పట్టణంబ విశ్రాంతి స్థానమా
   భక్తాళి వాంఛితంబ - ఆశింతు నిన్ సదా
   ఓ యేసు నన్నుగూడ - అచ్చోట జేర్చుము
   ఆ భాగ్యమేను జూడ - స్తోత్రింతు నెన్నడు